# భారతదేశంలో మెట్రిక్ అనంతర ఉన్నత విద్యను అభ్యసించే ఇతర వెనుకబడిన తరగతుల వారికి అందజేసే ఉపకారవేతనముల పథకం.

## (SCHEME OF POST-MATRIC SCHOLARSHIPS TO THE OTHER BACKWARD CLASSES FOR STUDIES IN INDIA)

**i.లక్ష్యం (Objective):**

భారతదేశ ప్రభుత్వం స్వాతంత్ర్యానంతరం అక్షరాస్యతను, విద్యను అభివృద్ధి చేయడానికి ఎన్నో చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారిలో విద్య మరియు ఆర్థిక విషయాలలో తగినంత ప్రోత్సాహం లేదని గ్రహించింది. అంతేకాక, ఉన్నత వర్గాల ప్రజలకు, వీరికి మధ్య ప్రతి విషయంలోనూ ఎంతో అసమానత ఉంది అన్నది తెలుసుకున్నది. బలహీనవర్గాలను సమర్ధవంతంగా అభివృద్ధి చేయుటకు 'విద్య' అన్న విషయంలో ఎంతో తోడ్పతున్నదన్న సంగతి ఒక స్పష్టమైన సర్వులూ ఆమోదించే సత్యం.

వెనుకబడిన తరగతుల సంక్షేమాభివృద్ధి కార్యవర్గం సిఫారసు చేసిన నివేదిక ఆధారంగా ఇతర వెనుకబడిన తరగతుల విద్యార్ధుల మెట్రిక్ తదనంతర విద్యకు కేంద్రం ప్రాయోజితం చేసిన నూతన ఉపకార వేతనముల పథకాన్ని ప్రారంభించుటకు ప్రతిపాదించింది.

ఈ పథకం యొక్క లక్ష్యం ఏమిటంటే ఇతర వెనకబడిన తరగతుల విద్యార్ధులకు మెట్రిక్ తదనంతర విద్య లేక ఉన్నత విద్యను ఆభ్యసించే వారికి ఆర్థిక సహాయం అందజేసేవారు తమ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసే విధంగా సహకారాన్ని అందించడం.

**ii. పరిధి**

భారతదేశంలో ఈ విద్యకు మాత్రమే ఉపకారవేతనాలు ఇవ్వబడతాయి. అభ్యర్థి శాస్వత నివాసం ఆధారంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రపాలిత ప్రాంతం అభ్యర్థికి ఉపకారవేతనం మంజూరు చేస్తుంది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు నూరు శాతం సహాయం అందిస్తుంది.

**iii. అర్హతకు వర్తించే నియమ, నిబంధనలు**

i. కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రాంతం ప్రకటించిన 'ఇతర వెనుకబడిన తరగతుల' వారికి సంబంధించి ఉన్న భారతీయులకు మాత్రమే ఉపకారవేతనములు ఇవ్వబడతాయి.

ii. గుర్తింపు పొందిన విద్యాసంస్థలలో మెట్రిక్ తదుపరి లేక ప్రాధమికోన్నత విద్య తదనంతర అన్ని గుర్తింపు పొందిన విద్యా విషయాలకు ఈ ఉపకారవేతనములు ఇవ్వబడతాయి కాని, దిగువ పేర్కొన్న కొన్ని మినహాయింపులు ఇవి:

"ఉపకారవేతనములు, శిక్షణ విద్యలైన విమాన నిర్వహణ ఇంజినీరు కోర్సు మరియు ప్రైవేటు పైలట్ లైసెన్స్ కోర్సులకు 'ట్రైనింగ్ షిప్ డఫర్ (ఐ.ఎన్.ఎస్. రాజేంద్ర)' కోర్సు, మిలిటరీ (సైనిక) కళాశాలలో శిక్షణకు (డెహరాడూన్) మరియు అఖిల భారత మరియు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పూర్వ పరీక్ష శిక్షణా కేంద్రాలలో కోర్సులకు, పారిశ్రామిక శిక్షణా సంస్థలలోని ట్రేడ్ కోర్సులకు ఇవ్వబడవు. "

iii. ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఎవరైతే రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతం ప్రకటించిన జాబితాలో ఉండి, ఆ ప్రాంతంలో శాస్వత నివాసం కలిగివుండి, మెట్రిక్యులేషన్ లేక తత్సమానమైన హయ్యర్ సెకండరీ పరిక్షను గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేక బోర్డునుండి ఉత్తీర్ణులవుతారో వారు ఈ పధకానికి అర్హులు.

iv. విద్యాభ్యాసంలో ఒక స్థాయిలో ఉత్తీర్ణులిన అభ్యర్థులు తిరిగి అదే స్థాయిలో వేరే శాస్త్రంలో (కోర్సులో) విద్యనభ్యసించినట్లయితే, ఉదాః I.A. తరువాత I.SC లేక B.Com (బి. కామ్), బి.ఏ. (B.A) లేక ఎమ్.ఏ (M.A) ఒక విషయంలో చేసి మరల ఇంకొక విషయం చేసే వారు, అర్హులు కారు.

v. ఒక వృత్తి విద్యా కోర్సును (ఉదాః ఎల్.ఎల్.బి) తరువాత బి.టి./బి.ఇ.డి సంపూర్ణంగా పూర్తిచేసి తిరిగి వేరొక వృత్తి విద్యా కోర్సును అభ్యసించే వారు అర్హులు కారు.

vi. ఉన్నత మాధ్యమిక పాఠశాలల్లో (Higher Secondary Schools) లేక మల్టీపర్పస్ ఉన్నత పాఠశాలల్లో పన్నెండవ తరగతి చదివే విద్యార్థులు ఈ పథకములో అర్హులు కారు. ఎందుకంటే, ఇవి అవిఛ్ఛిన్నమైన పాఠశాల విద్యగానే పరిగణింపబడతాయి. కానీ, కొన్ని సందర్భాలలో, పదవ తరగతి పరీక్ష మెట్రిక్యులేషన్ తో సమానమైనా, విద్యార్థులు పదవతరగతి ఉత్తీర్ణత తరువాత ఇతర విద్యను అభ్యసించుటకు చేరినా వారు మెట్రిక్ తదనంతర విద్యార్థులుగా గుర్తింపబడి, ఉపకారవేతనములను పొందుటకు అర్హులుగా లెక్కింపబడతారు. .

vii. వైద్య విద్యలో స్నాతకోత్తర విద్యను (పోస్ట్ గ్రాడ్యుయేట్ – Post Graduate)అభ్యసించే విద్యార్థులు వాటి విద్యాభ్యాసం సమయంలో వృత్తిని (Practice) చేపట్టినపుడు ఈ పధకానికి అర్హులు.

viii. వేరే విధంగా అర్హులైనప్పుడు, విద్యార్థులు ఆర్ట్స్ (సామాజిక శాస్త్రం/విజ్ఞాన శాస్త్రం – సైన్స్)/కామర్స్

(వాణిజ్య శాస్త్రం) వంటి కోర్సులలో స్నాతక విద్య (పోస్ట్ గ్రాడ్యుయేట్) నందుగాని, స్నాతకోత్తర విద్య (పోస్ట్ గ్రాడ్యుయేషన్) నందుగాని ఉత్తీర్ణులైనా, కాకపోయినా, తరువాత వేరే గుర్తించబడిన వృత్తి విద్య లేక సాంకేతిక సర్టిఫికెట్/డిప్లొమా/డిగ్రీలలో చేరినప్పుడు ఉపకారవేతనాలు మంజూరు చేయబడతాయి. కానీ, ఆ పిమ్మట ఉత్తీర్ణులు కాకపోతే, గ్రూప్ – ఏ కోర్సుల వారికి తప్ప వేరే వారికి అర్హత ఉండదు మరియు ఆ కోర్సులో మార్పులు అంగీకరింపబడవు.

ix. దూరవిద్య ద్వారా (కరస్పాండెన్స్ ద్వారా) తమ చదువును కొనసాగించే విద్యార్థులు వాపసుచేయ నవసరంలేని ఫీజు (రుసుము) చెల్లింపుకు అర్హులు. కరస్పాండెన్స్ విద్య అనగా దూరవిద్య మరియు విద్య కొనసాగింపుగా భావిస్తారు. ఈ పథకం ద్వారా, ఈ విద్యార్థులు వాపసు చేయ నవసరం లేని ఫీజు చెల్లింపును పొందడమే కాకుండా, ముఖ్యమైన/నిర్దేశించిన పుస్తకాల కొనుగోలు నిమిత్తం రూ. 500/-లను కూడా వార్షికంగా పొందగలుగుతారు.

x. ఉద్యోగులైన విద్యార్థులు, తమ ఆదాయం, తమ తలిదండ్రుల/సంరక్షకుల ఆదాయం వార్షికంగా కలిపి రూ. 44,500/- లకు మించినప్పుడు ఈ పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనం ద్వారా తమ తప్పనిసరి వాపసు చేయబడని ఫీజు చెల్లింపు వరకూ చేయబడడానికి అర్హులు.

xi. ఒకే తలిదండ్రుల/ఒకే సంరక్షకుల, ఇద్దరు పిల్లలు మాత్రమే ఈ ఉపకారవేతనములు పొందుటకు అర్హులు. ఈ నియమము బాలికలకు మాత్రం వర్తించదు. ఆ విధంగా, ఉపకారవేతనం పొందిన బాలికల తలిదండ్రుల/సంరక్షకుల యొక్క వేరే ఇద్దరు బాలురు ఉపకారవేతనం పొందుటకు ఎటువంటి ఆటంకం ఉండదు.

xii. ఒక ఉపకారవేతనం పొందినవారు వేరే పథకంలో ఇంకొక ఉపకారవేతనం/స్టైపెండ్ పొందరాదు.

xiii. ఒకవేళ వేరే ఉపకారవేతనం/స్టైపెండ్ మంజూరు చేయబడినప్పుడు విద్యార్థులు తమ వివేకంతో ఆలోచించి, ఏది వారికి లాభదాయకమో అది అంగీకరించి, తమ సంస్థ ఉన్నత అధికారి ద్వారా మంజూరు చేసే అధికార సంఘానికి తమకు కావలసిన ఉపకార వేతనం గురించి తెలపాలి. ఇతరమైన ఈ పథకంలో ఉపకారవేతనం అంగీకరించిన నాటినుండి, ఈ పథకంలోని ఉపకారవేతనం/స్టైపెండ్ ఇవ్వబడదు, కాని విద్యార్థి ఉచిత వసతి లేక రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఆర్థిక రాయితీ లేక వేరే వనరులనుండి పుస్తకాల కొనుగోలుకు, వేరే పరికరాల ఖర్చును పొందవచ్చు.

xiv. పరిక్షకు ముందు శిక్షణనిచ్చే కేంద్రాలనుండి విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంలో శిక్షణ పొందినట్లయితే, వారు అర్హులు కారు.

xv. నిరుద్యోగులైన విద్యార్థుల విషయంలో వారి తలదండ్రుల/సంరక్షకుల వార్షిక ఆదాయం అన్ని వనరుల నుండి కలిపి రూ. 44,500/- మించనిచో, ఈపథకం ద్వారా ఉపకారవేతనం పొందడానికి అర్హులు.

**గమనిక (Note)**-1: తలిదండ్రులు బ్రతికి ఉన్నంతకాలం (నిరుద్యోగులైన వివాహితులైన విద్యార్థినుల విషయంలో వారి భర్తలు) వారి వార్షికాదాయం అన్ని వనరులతో కలిపి గణిస్తారు. వేరే ఇతర కుటుంబ సభ్యులు సంపాదనా పరుల అయినప్పటికీ లేక్కించరు. ఆదాయ ధృవీకరణ వివరించ వలసి ఉంటుంది. ఒకవేళ తలదండ్రులిద్దరు మరణించినట్లయితే (నిరుద్యోగి అయిన వివాహిత విద్యార్థిని విషయంలో, ఆమె భర్త మరణిస్తే) విద్యార్థిని ఆదుకున్న సంరక్షకుని ఆదాయం గణనలోనికి వస్తుంది. ఎవరైనా విద్యార్థి తలిదండ్రుల మరణం వలన అతడి ఆదాయం వారి అకస్మాత్ మరణం వలన తగ్గిపోయి, ఈ పథకంలోని

ఆదాయ పరిమితిలోనికి వచ్చినట్లయితే, అతడి ఇతర అర్హతలు ఈ పథకంలోని ఉపకారవేతనం పొందడానికి సరిపోయినట్లియితే, అతడి తల్లి లేక తండ్రి మరణం జరిగిన నెల నుండి ఈ ఉపకార వేతనం పొందుటకు అర్హుడు. ఇటువంటి విద్యార్థుల ఉపకారవేతన అభ్యర్ధన పత్రాలు (Application form), అభ్యర్ధనా పత్రాలు ఆందజేయు చివరి తేదీ ముగిసినప్పటికీ, కారుణ్య ప్రాతిపదికాంశంగా పరిగణించి, అంగీకరింపబడతాయి. .

**గమనిక (Note)-2:** ఒక విద్యార్థి యొక్క తలిదండ్రులు గృహవసతి భత్యం (హౌస్ రెంట్ అలవెన్స్) పొంది, ఆదాయపన్ను నుండి ఆ విషయమై మిహాయింపు పొందినట్లయితే, ఆ విద్యార్థి కూడా 'ఆదాయం' లో ఈ విషయమై మినహాయింపు పొందుతాడు.

**గమనిక (Note)-3:** ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యా కోర్సులలో చేరినప్పుడు, విద్యా సంవత్సరం ఒక సంవత్సరానికి మించి ఉన్నా కూడా ఒక్కసారే అందజెయ్యాలి.

## IV. ఉపకారవేతనం యొక్క విలువ (Value of Scholarship)

నిర్వహణాఖర్చు, అంధ వియ్యార్థులకు పఠనం చేసే పఠితల వేతనం, తప్పని సరసైన వాపసు చేయబడని ఫీజు చెల్లింపులు, వైజ్ఞానిక యాత్రల వ్యయం, పరిశోధనాపత్రాలు, టైపింగ్ ప్రచుణల ఖర్చు, దూరవిద్యా ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల పూర్తికాల విద్యాభ్యాస పుస్తకాల కొనుగోలు ఖర్చు కలిపి ఉపకారవేతనం మొత్తం విలువలో ఉంటాయి. ఈ అంశాలన్నీ దిగువన పేర్కొనబడ్డాయి.

(i) **నిర్వహణా వ్యయం**

**(కోర్సు (1)** **నెలలో ఖర్చు, రూపాయలలో.**

| | రేటు, నిర్వహణా ఖర్చు | |
|---|---|---|
| | హాస్టల్ విద్యార్థులు | ఇంటినుండి వచ్చే విద్యార్థులు |
| **వర్గం (గ్రూపు) ఏ** | 425 | 190 |
| డిగ్రీస్థాయిలో ఇంజినీరింగ్/వైద్య విద్య దీనిలో భారతీయ వైద్యమైన బి.ఏ, ఎమ్ & ఎస్ మరియు వీటితో సమానమైన విద్యలైన ఆయుర్వేద, యునాని/టిబ్బియా మరియు హోమియోపతిక్ పద్ధతిలో వైద్య విద్య. బి.ఎస్.సి. (వ్యవసాయం)/వెటర్నరీ బి.వి.ఎస్.సి. /పిషరీస్ (బి.ఎఫ్.ఎస్.సి) . ఉన్నత సాంకేతిక విద్య మరియు అన్ని రకాలైన డిగ్రీ/మరియు మెట్రిక్ అనంతర వ్యవసాయ వెటర్నరీ సైన్సులోని కోర్సులు వృత్తి విద్యాపరమైనవి. | | |

| | | |
|---|---|---|
| **వర్గం (గ్రూపు) బి** | 290 | 190 |
| భారతీయ వైద్యంలో మరియు తత్సమానమైన ఆయుర్వేద, యునాని/టిబ్బియా, హోమియోపతి వైద్యంలో డిప్లోమా స్థాయి కోర్సులు. డిప్లోమా స్థాయి, దానితో పోల్చదగిన స్థాయిలో ఉన్న ఇంజినీరింగ్, సాంకేతిక, ఆర్కిటెక్చర్, వైద్యం, ప్రింటింగ్ టెక్రాలజీలో కోర్సులు, పర్యవేక్షణా (ఓవర్ సీ)అధికారి కోర్సు, డ్రాఫ్ట్స్ మెన్ (Draftsman) (ప్లానులు గీసే అధికారి) కోర్సు, సర్వేయర్ కోర్సు, వ్యాపార విమానాల పైలట్ (Commercial Pilot) లైసెన్స్ కొరకై కోర్సు, హోటల్ మేనేజ్ మెంట్ లో డిప్లోమా మరియు అన్నత స్థాయిలో కోర్సులు, అదే విధంగా కేటరింగ్ టెక్నాలజీ మరియు న్యూట్రిషన్ కోర్సులు, నర్సింగ్ శ్రNursing) మరియు ఫార్మసీ (Pharmacy)రంగాలలో డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు.<br><br>తంతి-తపాలా (వైర్ లెస్- Wireless) మరియు టెలివిజన్ నిర్వాహకులు (Operators - ఆపరేటర్స్) సౌండ్ ఇంజినీరింగ్ మరియు సౌండ్ రికార్డింగ్ కోర్సులు, సినిమా దర్శకత్వం (Film Directin)/నటన (Acting)/ఫొటోగ్రఫీ (Photography)/స్క్రీన్ ప్లే (Screenplay)/రచన (Writing) బిజినెస్ మేనేజ్ మెంట్ లో డిగ్రీ/పోస్ట్ గ్రాడ్యుయేట్/డిప్లోమా కోర్సులు, చార్టర్డ్ ఎకౌంటెంట్/కాస్ట్ ఎకౌంటెంట్/విజ్ఞాస శాస్త్రంలో(Science)/ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు. | | |
| **వర్గం (గ్రూపు) సి** | 290 | 190 |
| ఇంజనీరింగ్/టెక్నాలజీ/వ్యవసాయం (Agriculture) మరియు వైద్య విద్యలో సర్టిఫికెట్ కోర్సులు, వ్యవసాయం Agriculture)), ఫార్మసీ, వెటర్నరీ సెన్సు, ఫిషరీస్, పాడి అభివృద్ధి (Dairy Development), శుభ్రత మరియు సామాజిక ఆరోగ్యం (Hygiene and public health) లలో డిప్లోమా మరియు సర్టిఫికెట్ కోర్సులు. శానిటరీ ఇన్స్ పెక్టర్ కోర్సు, గ్రామీణ సేవల (Rural Services) కోర్సులు, సహకారం మరియు సమాజిక అభివృద్ధి (Co-Operation & Community Development) కి సంబంధించిన కోర్సు, జాతీయ అగ్నిమాపక సేవ కళాశాలలో | | |

| | | |
|---|---|---|
| ఉప అధికారి కోర్సు (Sub-Offcer, National Fire Service College, Nagplur), గ్రంధాలయ శాస్త్రం (Library Science). | | |
| ఉపాధ్యాయ శిక్షణా విద్యలో (Teachers Training) డిగ్రీ/పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు, గ్రంధాలయ శాస్త్రం (Library Science) మరియు వ్యాయామ శాస్త్రం (Physical Education( సంగీతం (Music), లలితకళలు (Fine Arts) మరియు 'లా' విద్య, చేతి వృత్తి శిక్షణా కోర్సు (Craft instructors Training Course కోర్సు;, హోటల్ మేనేజ్ మెంట్ లో/కేటరింగ్ టెక్నాలజీలో సర్టిఫికెట్ కోర్సు, అప్లైడ్ న్యూట్రిషన్ (పోషకాహార శాస్త్రం), ప్రయాణీకుల శిక్షణా కోర్సు (Passenger Transport Management), ఫార్మసీలో అసోసియేట్ డిగ్రీ, సామాజిక (Arts) మరియు వాణిజ్య (Commerce) శాస్త్రాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు. | | |
| **వర్గం (గ్రూపు) డి** | 230 | 120 |
| గ్రాడ్యుయేట్ స్థాయి వరకు సామాన్యమైన కోర్సులు (General Courses) (2 సంవత్సరాలు మరియు ఆ తర్వాతి). | | |
| **వర్గం (గ్రూపు) ఇ** | 150 | 90 |
| 11వ తరగతి మరియు 12వ తరగతి (10+2 వ్యవస్థలో) ఇంటర్మీడియేట్ కోర్సులు మరియు జనరల్ కోర్సులలో డిగ్రీ స్థాయిలో మొదటి సంవత్సరం వరకూ. | | |

గమనిక (Note) **<u>1 కమర్షియల్ పైలట్ లైసెన్స్ కోర్సు (CPL) (వాణిజ్య విమానాల పైలట్ లైసెన్స్ కోర్సు).</u>**

బి వర్గంలో కమర్షియల్ పైలట్ లైసెన్స్ కోర్సు ఉంటుంది. సంవత్సరానికి 20 మందికి (CPL) విద్యార్థులకు ఈ పథకం అమలు చేయబడుతుంది. దీనికి సంబంధించి, విద్యార్థుల నుండి దరఖాస్తులు అందకానే, సంబంధిత రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు, వారి అరహతలను పరిశీలించిన తరువాత, CPL సిక్షణకు అర్హులైన వారి (పేర్లతో) ధరఖాస్తు అను 'సామాజిక న్యాయం మరియు అభివృద్ధి (Social justice and Empowerment)' మంత్రిత్వ శాఖకు ప్రతీ ఆర్ధిక సంవత్సరం, తెలియజేస్తాయి. (మంత్రిత్వ శాఖకు నేరుగా ఈ ధరఖాస్తులను పంపవలసిన అవసరం లేదు). ఈ సమాచారం అందుకున్న తరువాత, మంత్రిత్వశాఖ, దేశం మొత్తం మీద 20 మందిని ఎంపిక చేసుకునేందుకు (మొది వారికి మొదట్ పద్దతి) సంబంధిత రాష్ట్ర/కేంద్రపాలిత ప్రభుత్వాలకు అనుమతి ఇస్తుంది. ఎంపిక కాబడిన విద్యార్థులకు (అభ్యర్థులకు) బి గ్రూపు కోర్సులకు వర్తించే రేట్లతో, అంటే నెలకు

రూ. 290/-లు హాస్టలు విద్యార్థులకు, రూ. 190/- లు ఇంటినుంటి వచ్చే విద్యార్ధులకు, పోషణ ఖర్చు (Maintenance Allowance) గా ఇవ్వబడుతుంది. దీనికి అదనంగా, అన్ని తప్పనిసరి ఫీజులు మరియు విమాన ప్రయాణ ఖర్చులు కూడా ఫీజు చెల్లించినప్పుడు ఇవ్వబడతాయి.

**గమనిక (Note) 2:** ఎమ్.ఫిల్ (M.Phil) మరియు పి.హెచ్.డి.(Ph.D) కోర్సులు స్నాతకోత్తర (Post Graduation Courses) విద్యలు. ఇటువంటి విద్యార్ధులకు ఇచ్చే ఉపకారవేతలం, గ్రూప ఏ మరియ. బి లేక సి కోర్సుల యొక్క పోషణ ఖర్చు రేటుతో (Maintenance Allowance) వారి చదువుకునే కోర్సుని బట్టి ఉంటుంది.

**గమనిక (Note) 3** ఉచిత వసతి/భోజన సదుపాయం ఉన్న విద్యార్ధులకు, పోషణ ఖర్చు (Maintenance Allowance) లు హాస్టలు విద్యార్ధుల పోషణ ఖర్చు రేటులో 1/3 వంతు ఇవ్వబడుతుంది.

ii) <u>అంధ విద్యార్థులకు ( Blind Scholars) పఠనం చేసే పఠితల వేతనం (Reader Charges for Blind Students)</u>

దిగువన పేర్కొన్న విధంగా అంధ విద్యార్ధులకు, అదనంగా 'పఠితల వేతనం' రూపంలో వ్యయం చేయబడుతుంది.

| **వర్గం (గ్రూపు)** | **పఠితల వేతనం (నెలకు రూపాయలలో)** (Reader allowance - rupees per month) |
|---|---|
| గ్రూపు ఏ,బి,సి | 100 |
| గ్రూపు డి | 75 |
| గ్రూపు ఇ | 50 |

iii) <u>**ఫీజు:**</u> విద్యార్ధులకు చేరిక/నమోదు (Enrolment/registration) ట్యూషన్ ఫీజి (శిక్షణకు అయ్యే ఖర్చు), ఆటలు (Games) సంఘం (Union), గ్రంధాలయం (లైబ్రరీ), పత్రిక (Magazine), వైద్య పరీక్ష (Medical Examination), ఫీజులు మరియు కొన్ని తప్పనిసరి ఫీజులు. విద్యార్ధి యూనివర్సటీ/బోర్డుకు చెల్లించేవి, ఈ పథకం ద్వారా ఇవ్వబడతాయి. వాపసు ఇవ్వబడే డిపాజిట్ ఫీజులు వంటివి – కాషన్ డిపాజిట్, రక్షణ రుసుము (Security Deposit) వీటిలో కలపబడవు.

iv) <u>**అధ్యయన యాత్రలు (Study Tours)**</u> వృత్తి విద్యా కోర్సులు, సాంకేతిక విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్ధులు తమ అధ్యయన యాత్రలకు గరిష్టంగా సంవత్సరానికి రూ. 500/- పొంద గలుగుతారు. వారు వాస్తవంగా తమ ప్రయాణ ఖర్చులు మించినప్పటికీ పరిమితి రూ. 500/- ల వరకూ మాత్రమే ఉంటుంది. ఇది కూడా వారి విద్యా సంస్థ అధికారి అధ్యయన యాత్ర వారి విద్యాభ్యాసంలో ఒక ముఖ్యమైన విషయంగా ధృవీకరించినట్లయితే, మాత్రమే ఇవ్వబడుతుంది.

v) **పరిశోధనా (థిసిస్) వ్యాసం (సిద్ధాంత వ్యాసం) టైపింగ్/ప్రచురణ (ప్రింటింగ్) ఖర్చులు (Thesis typing, printing charges)**

సంస్థ యొక్క పరిశోధనాధికారి చూపించిన మేరకు పరిశోధక విద్యార్థులకు గరిష్టంగా రూ. 600/- లు సిద్ధాంత వ్యాసం (Thesis) టైపింగ్/ప్రచురణ (ప్రింటింగ్) ఖర్చుల నిమిత్తం ఇవ్వబడుతుంది.

**V. అభ్యర్థుల ఎంపిక (Selection of Candidates)** ఈ పథకంలో పేరా-3 లో పేర్కొన్న విధంగా, అర్హత నియమాలకు అనుగుణంగా కలిగివున్న అందరూ అర్హులైన ఇతర వెనకబడిన తరగతుల అభ్యర్థులు ఈ ఉపకార వేతనములను పొందడానికి అర్హులు. ఒక రాష్ట్రానికి చెందిన అభ్యర్థులు వేరొక రాష్ట్రంలో విద్యాభ్యాసం చేస్తున్న పరిస్థితిలో వారు తాము ఏ రాష్ట్రానికి చెందినవారో, ఆ రాష్ట్రానికి సంబంధించిన అధికారులకు తమ ధరఖాస్తులను అందజేయాలి. వారి రాష్ట్రం నుండి వారికి ఉపకారవేతనం మంజూరు చేయబడుతుంది. ఫీజులో మినహాయింపు లేక వేరే విధమైన రాయితీలలు కూడా స్వరాష్ట్రంలో ఉన్నప్పుడు వారు అవికూడా పొందగలుగుతారు.

**VI. ఉపకార వేతనాల కాలపరిమితి మరియు పొడిగింపు (Duration and Revewal of Awards)**

i. విద్యార్థుల సత్ప్రవర్తన, క్రమం తప్పకుండా హాజరు కావడం వంటివి ఉన్నప్పుడు, ఉపకారవేతనం మొదటిసారి ఇచ్చిన నాటి (స్థాయి) నుండి, అతడి విద్యాభ్యాసం పూర్తయ్యేవరకూ ఇవ్వబడుతుంది. ఒక కోర్సులో అది చాలా సంవత్సరాలు కొనసాగే పక్షంలో ఒక విద్యార్థి తరువాత ఉన్నత తరగతికి ఉత్తీర్ణుడైనప్పుడు ఆ పరీక్షలు విశ్వ విద్యాలయం జరిపినవా లేక ఆ సంస్థ నిర్వహించినవా అన్నవి పరగణింపబడదు మరియు వారి ఉపకార వేతనం పొడిగింపబడుతుంది.

ii. ఒక ఇతర వెనకుబడిన తరగతుల విద్యార్థి గ్రూప్ ఏ (Group-A) కోర్సులో పరీక్షలో మొదటిసారి ఉత్తీర్ణుడు కాకపోతే కూడా ఉపకారవేతన పొడిగింపు చేయబడుతుంది. కానీ, రెండవ మరి కొన్ని సార్లు తప్పితే, ఏ తరగతిలోనైనా ఆ విద్యార్థి తన ఖర్చులను తానే భరించవలసి ఉంటుంది. తిరిగి ఉన్నత తరగతికి ఉత్తీర్ణుడయ్యే వరకూ.

iii. ఒక విద్యార్థి అనారోగ్యంతో గాని లేక వేరే విధమైన సమస్యవల్ల గాని వార్షిక పరిక్షకు హాజరు కాలేనప్పుడు ఉపకార వేతనములనిచ్చే కాలం తరువాత విద్యా సంవత్సరానికి పొడిగింపబడుతుంది. ఇందుకొరకు విద్యార్థి, విద్యా సంస్థ యొక్క ఉన్నతాధికారికి మెడికల్ సర్టిఫికెట్ లేక దానికి అవసరమైన ఇతర నిరూపణలను గాని దాఖలు చేయవలసి ఉంటుంది. ఆ సర్టిఫికెట్ లో ఆ విద్యార్థి పరిక్షకుహాజరయి నట్లయితే, ఉత్తీర్ణడయ్యేవాడని ధృవీకరించవలసి ఉంటుంది.

iv. ఒక విశ్వవిద్యాలయం/విద్యా సంస్థ నియమావళి ప్రకారం క్రింది తరగతిలో ఒక విద్యార్థి పరిక్ష తప్పినప్పటికీ, ఉన్నత తరగతికి ప్రమోట్ చేసి కొద్ది కాలం తర్వాత పరిక్షను మళ్లీ నిర్వహించ

దలిస్తే ఆ విద్యార్థి తాను ప్రమోట్ చేయబడిన తరగతికి ఉపకారవేతనం పొందడానికి అర్హుడయిన పక్షంలో అర్హుడు.

**VII. చెల్లింపు (Payment)**

i. పోషణ వ్యయం (Maintenance Allowance) ఏప్రిల్ 1వ తారీఖునుండి గాని, లేక విద్యార్థి విద్యా సంస్థలో ప్రవేశించిన నెలనుండి గాని ఏది తర్వాతది అయితే, దాని ప్రకారం విద్యా సంవత్సరం ముగిసే సమయం వరకూ పరీక్ష పూర్తయ్యేదాకా ఇవ్వబడుతుంది (సెలవుల పోషణ వ్యయం కూడా కలుపుకుని). తర్వాత ఒకవేళ విద్యార్థి ఒకనెలలో 20వ తారీఖు తర్వాత విద్యా సంస్థలో చేరితే ఆ తరువాత నెల నుండి చెల్లింపు ఉంటుంది.

ii. ముందు సంవత్సరాలలో ఇవ్వబడిన ఉపకార వేతనములు పొడిగింప వలసి వచ్చినపుడు, పోషణ వ్యయం క్రిందటి సంవత్సరం ఏ నెలవరకూ చెల్లించేరో, అ నెల తరువాతనుండి చదువు కొనసాగిస్తూ ఉన్న పక్షంలో తిరిగి ఇవ్వబడుతుంది (ఉదా: జూనియర్ ఇంటర్మీడియేట్ నుండి సీనియర్ ఇంటర్మీడియేట్ వరకూ).

iii. మైంటెనెన్స్ అలవెన్స్(Maintenance Allowance (పోషణ వ్యయం) నుండి అందరు విద్యార్థులు అవసరమైన పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ మొదలైనవి కొనుక్కోవాలి. ఒకవేళ ఎవరైనా విద్యార్థి పాఠ్య పుస్తకాలు, స్టేషనీరీ కలిగి లేడని అతడి విద్యా సంస్థ యొక్క అధికారి పిర్యాదు చేసినట్లయితే ఉపకారవేతనం మంజూరు చేసే అధికార సంఘం ఉపకార వేతనమును తగ్గించే అవకాశం ఉంటుంది.

iv. ఎంపిక చేయబడిన విద్యార్థులకు వారి రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతం పరిపాలనా విభాగం ఈ ఉపకార వేతనం గురించి ఉన్న కార్యసరళి (Procedure) ను అనుసరించి ఉపకార వేతనమును మంజూరు చేస్తుంది.

v. ఎమ్.బి.బి.ఎస్. కోర్సులో సహాయ వైద్యుడిగా/హౌస్ సర్జన్ గా ఉన్న కాలంలో లేక వేరే కోర్సులో ప్రాక్టికల్ శిక్షణ పొందుతున్న కాలంలో ఆ విద్యార్థి ధన ప్రతిఫలం గాని లేక స్టైపెండ్ లేక భత్యం గాని పొందినట్లయితే, ఉపకార వేతనం ఇవ్వబడదు.

**VIII. <u>ఉపకారవేతనం మంజూరుకు ఉన్న ఇతర షరతులు (Other Conditions for the Award)</u>**

i. విద్యార్థుల సంతృప్తికరమైన పురోగతి, సత్ప్రవర్తనపై ఉపకారవేతనం మంజూరు చేయడం ఆధారపడిఉంటుంది. విద్యా సంస్థ అధిపతి ఏ సమయంలోనైనా ఒక విద్యార్థి అతడి చర్యలవల్ల గానీ, ఉపేక్ష వలన గానీ, పురోగతి సంతృప్తికరంగా సాధించలేనప్పుడు అతని ప్రవర్తన సరిగా లేక, సమ్మెలలో పాల్గొనడం, హాజరు సరిగా ఉండకపోవడం, అధికారుల అనుమతి పొందకపోవడం మొదలైనవాటి వల్ల పిర్యాదు చేసినట్లయితే, ఉపకార వేతనములు మంజూరుచేసే అధికార సంఘం ఉపకార వేతనమును రద్దు చేయడం గానీ, ఆపివేయడం గాని లేక కొంత కాలం వరకూ చెల్లింపులు చేయకుండుట గానీ, చెయ్యవచ్చు.

ii. ఒక విద్యార్థి ఉపకార వేతనమును 'అసత్య వివరణ' ద్వారా పొందినట్లయితే అతడు/ఆమె ఉపకార వేతనము వెంటనే రద్దు చేయబడుతుంది. చెల్లింపబడిన ఉపకారవేతన సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం తన నర్ణయ విధానంతో తిరిగి పొందుతుంది. అటువంటి విద్యార్థి ఎటువంటి పథకంలో కూడా ఉపకారవేతనమును పొందకుండా ఎప్పటికి బ్లాక్ లిస్ట్ చేయబడి, బహిష్కరింపబడతాడు/పడుతుంది.

iii. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఒక విద్యార్థి తాను మొదట చేరిన కోర్సు కు ఉపకార వేతనం పొందుతూ వేరొక కోర్సులోకి మారినపుడు, విద్యా సంస్థ మారినప్పుడు అతడి ఉపకార వేతనం రద్దు చేయబడుతుంది. విద్యా సంస్థ అధిపతి ఇటువంటి విద్యార్థుల గురించి పిర్యాదు చేయాలి. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయ విధానంతో సొమ్మును తిరిగి రాబట్టుకుంటుంది.

iv. ఒక విద్యార్థి విద్యా సంవత్సర కాలంలో తాను ఉపకార వేతనమును పొందుతున్న కోర్సును అర్థాంతరంగా మానివేసినట్లయితే, ఏ చదువుకైతే అతడు/ఆమె ఉపకార వేతనం పొందారో అది రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాధికారంతో తిరిగి తీసుకుంటుంది.

v. భారతదేశ ప్రభుత్వం నిర్ణయాధికారం వలన ఈ నియమ, నిబంధనలు ఏ సమయంలోనైనా మార్చవచ్చు.

## IX. <u>ఈ పథకం యొక్క ప్రకటన (Announcement of the Scheme)</u>

అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు మే, జూన్ లలో ఈ పథకంలోని అంశాలను నివరించి అన్ని ముఖ్యమైన వార్తా పత్రికలు మరియు ఇతర మీడియాలలో ధరఖాస్తులను కోరుతూ ప్రకటనల నిస్తాయి.

ధరఖాస్తు ఫారముల కొరకు మరియు ఇతర వివరణల కొరకు విద్యార్థులు తమ రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వం వారికి విన్నవించుకోవాలి.

అభ్యర్థి పూర్తి చేసిన ధరఖాస్తును సంబంధింత అధికారులకు ధరఖాస్తులను తీసుకునే చివరితేదీ గడువు లోపల దాఖలు చేయాలి.

## X. <u>ధరఖాస్తు పంపే విధానం (Procedure for Applying)</u>

**i.** ఉపకారవేతనమునకు చేసే ధరఖాస్తులో తప్పనిసరిగా ఉండవలసినవిః

- నిర్దేశించిన విధంగా ఫార్మ్ లో ఉపకారవేతనమునకు ధరఖాస్తు కాపీ ('ఫ్రెష్ '(మొదటి) మరియు పొడిగింపబడే ఉపకారవేతనములకు విడివిడిగా నిర్దేశింపబడిన ధరఖాస్తు ఫారములున్నాయి)
- విద్యార్థి సంతకం చేసిన ఒక పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (కొత్త ఉపకార వేతనములకు)
- ఉత్తీర్ణుడైన అన్ని పరీక్షలకు సంబంధించి సర్టిఫికెట్లు/డిప్లోమా/డిగ్రీ మొదలైన వాటిని ఒక కాపీ జత చేయాలి.

- తహసీల్దారు స్థాయికన్న చిన్న స్థాయిలో ఉన్న రెవెన్యూ అధికారి ధృవీకరించిన వాస్తవ (Original) సంతకం చేసిన కులధృవీకరణ పత్రం.
- తలిదండ్రులు/సంరక్షకులు తమ ఆదాయం అన్ని వనరులనుండి కలిపి వచ్చేది ప్రకటించిన, ఒక ఆదాయ ధృవీకరణ పత్రం.
- ముందు సంవత్సరం పొందిన ఉపకార వేతనం యొక్క రసీదు సంబంధిత విద్యా సంస్థ అధికారి కూడా సంతకం చేసినది ధరఖాస్తుతో పాటూ జతచేయాలి. అభ్యర్థి ఈ పథకం ద్వారా ఇంతకు ముందు సంవత్సరం ఉపకార వేతనం పొందినప్పుడు ఈ విదంగాచేయాలి.

ii. పూర్తి చేసిన ధరఖాస్తు ఫారమును విద్యార్థి తాను ప్రస్తుతం చదువుతున్న సంస్థలో గాని, అంతకు ముందు సంస్థలో గాని ఉన్న సంస్థ యొక్క అధిపతికి అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం/కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన అధికారిని ఉద్దేశించి ఈ ధరఖాస్తు ఉండాలి. అధికారికి, విద్యార్థికి చెందిన రాష్ట్ర /కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తాయి.

iii. అసంపూర్తిగా ఉన్న ధరఖాస్తులు, గడువు తేదీ దాటిన తరువాత అందినవి లెక్కింపబడవు.

## XI. <u>పర్యవేక్షణ (Monitoring)</u>

ఈ పథకంను అమలు పరచే సంస్థల ద్వారా, ఈ పథకం ఆర్థికంగా, క్రియాత్మకంగా సాధించినది వివరణాత్మక సమాచారంతో తెలుసుకుని పర్యవేక్షణ చేయబడుతుంది. సాధారణంగా ఈ పథకంను అమలు పరిచే సంస్థలు ఉపకారవేతనములు పొందే లబ్దిదారుల తరగతి ప్రకారం మరియు బాల బాలికల సంఖ్య ప్రకారమూ త్రైమాసిక నివేదికలు ఇవ్వవలసి ఉంటుంది. ఆర్థిక విషయంలో క్రిందటి ఆర్థిక సంవత్సరంలో వాస్తవంగా అయిన ఖర్చుల వివరాలు ప్రస్తుతం నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో జరగబోయే వ్యయం గురించి సమాచారంతో సంబంధిత సంస్థలు నివేదికను ఇస్తాయి. ఈ పథకంను అమలు పరిచే సంస్థలు ఇటీవల ఆడిట్ చేయబడిన ఖాతాలను గురించి కూడా నివేదికలను ఇవ్వవలసి ఉంటుంది.

## XII. <u>సమీక్ష (Evaluation)</u>

దేశంలోని వివిధ ప్రదేశాలలో (ప్రాంతాలలో) ఈ పథకం యొక్క పనితీరు గురించి, 'సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్' (సామాజిక న్యాయం మరియు అభివృద్ధి) మంత్రిత్వ శాఖ, ప్రతిష్టాత్మకమైన సంస్థలు/సంఘాలను అధ్యయనం చేయడానికి నియమిస్తుంది. ఈ అధ్యయనం మంత్రిత్వ శాఖ కేంద్ర నిధులను తీసుకుని పనిచేసే రిసెర్చ్ మరియు ట్రైనింగ్ వారి పర్యవేక్షణలో జరుగుతుంది.